http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శుక్రవారం 23 మే 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad




## వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మే 22** హాజరైన పట్టణ ప్రముఖులు.. వేలాది భక్తులు మంచిర్యాల జిల్లా, మందమర్రి పట్టణంలో పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయం లో. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని, మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని శ్రీ పంచముఖి హనుమాన్ దేవాలయం రజతొత్సవ వేడుకలను త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణలో..శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవ వేడుకలు ఘనంగా జరిపించారు. ఈ వేడుకలను తిలకించేందుకు హాజరైన భక్తులు,పూజా కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఆరు రోజులుగా కొనసాగుతున్న మహా పూర్ణాహుతి సంపూర్ణం చేశారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ కాంత్ చార్యుల నేతృత్వంలో.. రజతోత్సవ వేడుకలలో భాగంగా,శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి,శ్రీశ్రీశ్రీ దేవానంద రామానుజ స్వామి 108 అనుభవజ్ఞులైన వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ,శ్రీ సీతారాముల పట్టాభిషేకం కల్యాణ మహెూత్సవ ఘట్టాలను కనుల పండుగలా.. నిర్వహించారు. కళ్యాణ వేడుకలను 5 వేలకు పైగా భక్తులు తిలకించారు. అనంతరం అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి, ఆ సీతా రామాంజనేయ కృపకు పాత్రులైనారు.ఈ కార్యక్రమంలో.. యాజ్ఞికులు సముద్రాల శ్రీనివాస చార్యులు, అనంతచారీ కుమారాచార్యులు,డింగరి కృష్ణ చైతన్య చార్యులు, శ్రీకాంతా చార్యులు,నవీన్ చార్యులు, నరసింహ చార్యులు, సింగరేణి డైరెక్టర్ ఈఅండ్ఎం,సోలార్ ఎనర్జీ డైరెక్టర్లు,ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ దంపతులు,ఆలయ ధర్మకర్త కీర్తిశేషులు కల్వకుంట్ల సురేందర్ రావు కుటుంబ సభ్యులు, సీ.ఐ శశిధర్ రెడ్డి,ఎస్సై రాజశేఖర్,ఆలయ కమిటీ సభ్యులు శంకర్రావు నల్వాల సమ్మయ్య యాదవ్, హనుమాన్ దీక్ష స్వాములు,మహిళా సేవా సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం

**కుందూరు శ్రీనివాస్ రెడ్డి,**
**లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షులు.**



**అగ్నిధార న్యూస్,( రామగుండం):** గడిచిన 12సంవత్సరాలుగా రామగుండం ఏరియా లారీ యజమానుల సంక్షేమ సంఘంలోని లారీలకు బసంత్ నగర్లోని టోల్ గేట్ నిర్వాహకులు అసంబద్ధంగా రూ.759/- రూపాయలు వసూలు చేస్తున్న విషయాన్ని సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘం సభ్యులతో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకువెళ్లగా, వారి సూచన మేరకు గడిచిన అయిదు రోజుల క్రితం టోల్ గేట్ వద్ద లారీ యజమానులు పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించగా హెచ్ కె ఆర్ యాజమాన్యం దిగి వచ్చి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో చర్చలు జరుపగా, బసంత్ నగర్ టోల్ గేట్ వద్ద రిటర్న్ లారీలకు రూ.152/- మాత్రమే వసూలు చేయాలని ఒప్పందం జరిగిన నేపథ్యంలో,లారీ యజమానుల సంక్షేమానికి కృషి చేసినందుకు లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కుందూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘం కార్యాలయం వద్ద గురువారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గార్ల చిత్రపటాలకు పాలభిషేకం నిర్వహించారు..ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఆర్ఎంసి అధ్యక్షులు బొంతల రాజేష్, తాజా మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు విచ్చేసి, వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన అనంతరం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బొంతల రాజేష్, మహంకాళి స్వామి గార్లు మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యేగా రాజ్ ఠాకూర్ గ గెలిచిన మొదలు నేటి వరకు లారీ యజమానుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని అందులో భాగంగా ఆర్ జి-2 పరిధిలోని ఫేజ్-2 నుండి లైన్ లారీలకు బొగ్గు లోడింగు ఇప్పించడంతో పాటు పెద్దపల్లి జిల్లా పరిధిలోని అన్ని గ్రామాల్లోని వడ్లను కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లుల వరకు రవాణా చేసే టెండరును రామగుండం ఏరియా లైన్ లారీ యజమానుల సంక్షేమ సంఘంనకు ఇప్పించేలా కృషి చేయడంతో పాటు నేడు బసంత్ నగర్ టోల్ గేట్ వద్ద రిటర్న్ లారీలకు దాదాపుగా 600రూపాయలు ఆదా అయ్యేలా కృషి చేసిన ఘనత కేవలం రాజ్ ఠాకూర్ కే సాధ్యమయిందని,వారికి కృతజ్ఞతగా పాలాభిషేకం చేయడం జరిగిందని తెలిపారు, రానున్న రోజుల్లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వెంటే మా సంఘం ఉంటుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిప్పారపు శ్రీనివాస్,గట్ల రమేష్, ఎండీ. ముస్తఫా, తిరుపతి,కళ్యాణి సింహాచలం, ధూళికట్ట సతీష్, వంశీ, లారీ యజమానులు పాండు రంగా రావు, అమ్ము, ప్రభాకర్ రెడ్డి, రెడ్డి, శివరాత్రి శ్రీనివాస్, లతో పాటు అధిక సంఖ్యలో సంఘం సభ్యులు, యజమానులు, డ్రైవర్లు, క్లీనర్లు పాల్గొన్నారు...

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ

ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని వీరన్న పల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ వీరన్నపల్లి గ్రామ లో బిఆర్ఎస్ పార్టీ నాయకుల తో కలిసి గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో, గ్రామ ఆశ వర్కర్ శోభ, నూనె రాఘవేందర్, దేవేందర్, పెర్మల యాదయ్య, మిన్నాల భరత్ యాదయ్య వెంకటేష్ మిత్రమండలి సభ్యులతో కలిసి గర్భిణీ స్త్రీలకు కిట్లను పంపిణీ చేయడం జరిగింది.

## ఏరియా ఆస్పత్రిలో వైద్య సేవలను మరింత విస్తృత పరచండి


### సింగరేణి సీ అండ్ ఎండి కి రామగుండం ఎమ్మెల్యే వినతి



**అగ్నిధార న్యూస్,(రామగుండం):** గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత విస్తృతం చేయాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ విజ్ఞప్తి చేశారు.గురువారం హైదరాబాద్ లో సింగరేణి భవన్సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.గోదావరిఖని ఏరియా హాస్పిటల్లో మెరుగైన వైద్య సేవలందించేందుకు అనేక కీలక అభ్యర్థనలు చేశారు.గోదావరిఖని ఏరియా హాస్పిటల్ను రామగుండం ప్రాంతంలోని కార్మికులకే కాకుండా మంచిర్యాల మందమర్రి శ్రీరాంపూర్,బెల్లంపల్లి,భూపాలపల్లి తదితర ప్రాంతాల నుండి వేలాదిమంది సింగరేణి కార్మికులు వారి కుటుంబ సభ్యులు వైద్య సేవల కోసం ఆశ్రయిస్తున్నారని,హాస్పిటల్ సదుపాయాలను విస్తరించడం అత్యవసరమని విజ్ఞప్తి చేశారు.శాశ్వత ప్రతిపాదికన స్పెషలిస్ట్ వైద్యుల నియామకం చేపట్టాలని,న్యూరో ఫిజిషియన్,పెడియాట్రిషియన్,ఈ ఎన్ టి స్పెషలిస్ట్ (కన్ను,ముక్కు గొంతు) ఓఫ్థాల్మోలాజిస్టు (కంటి వైద్యుడు),రేడియోలాజిస్టు,ఎక్స్ట్రా ఫిజిషియన్,న్యూరో ఫిజీషియన్ తదితర నియామకాలు జరిగితే కార్మికులకు ప్రాథమికం నుండి స్పెషలిస్టు స్థాయి వరకు సమగ్ర వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని వినతి పత్రం లో పేర్కొన్నారు.2డి ఇకో,టి ఎం టి టెక్నీషియన్,ఆపరేటర్,ప్రస్తుతం ఉన్న డయాలసిస్ బెడ్స్ సంఖ్యకు అదనంగా 5 బెడ్స్ మంజూరు చేయాలని, గోదావరిఖని ఏరియా హాస్పిటల్ను ఒక ఆధునిక వైద్య సదుపాయాలతో కూడిన వైద్య శాల గా తీర్చి దిద్దాలని ఎమ్మెల్యే కోరారు.అందుకు బలరాం నాయక్ సానుకూలంగా స్పందించారు. వీలైనంత త్వరగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖాధికారులకు సూచనలిచ్చారు.

## నిరుపేద ఆడబిడ్డ వివాహానికి విరాళం అందజేత

**కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** చారకొండ మండల జూపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి ప్రధాన అనుచరుడు అరెకంటి యాదమ్మ మాజీ ఎంపీటీసీ కీర్తిశేషులు బాలస్వామి దంపతుల కుమార్తె వివాహానికి ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా 20,000 ఇరవై వేలు రూపాయలు విరాళం అందజేసిన కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఈ కార్యక్రమంలో, నాయకులు రాములు యాదవ్,కొండల్,మల్లేష్,సైదులు, తిరుపతయ్య, కల్వకుర్తి బి ఆర్ ఎస్ నాయకులు మరోజు మధు, రాముగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మదాబాద్ ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే: టిఆర్ఆర్




**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :**మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి పరిశీలించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన గురువారం ఉదయం బస్టాండ్ను సందర్శించారు.ఈ సందర్భంగా ప్రయాణికుల సౌకర్యార్థంగా నిర్మిస్తున్న కొత్త ప్లాట్ఫారమ్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన చెప్పారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని బస్టాండ్ను ఆధునికీకరించేందుకు తగిన నిధులను కేటాయించామని పేర్కొన్నారు.ప్రతి రోజూ వందలాది మంది ప్రయాణికులు ఈ బస్టాండ్ను వినియోగిస్తుంటారు. వారికి వర్షాకాలంలో తడిచే సమస్య లేకుండా, శుభ్రంగా ఉండే వసతి కల్పించేందుకు ఈ అభివృద్ధి పనులు చేపట్టాం అని ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధిగా ప్రాంత అభివృద్ధే తన ప్రధాన కర్తవ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కమతం విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా?, సతీష్ రెడ్డి, మాజీ కోఆప్షన్ నెంబర్ ఈసా బస్రావి, హెచ్ ముకుందం, ఎల్. మధు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** మండలం, చిన్నయిపల్లి గ్రామపంచాయతీలో గురు వారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనతో పాటు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా, మాజీ ఎంపిటిసి వెంకట రాములు, బీసీ సెల్ అధ్యక్షుడు ముకుందం, మాజీ కో ఆప్షన్ నెంబర్స్ రహీం, ఈసా బస్రావి, గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గండీడ్ మండల కేంద్రంలో మూడవ రోజు టీచర్ ట్రైనింగ్ విజయవంతం



**అగ్నిదార న్యూస్ మహమ్మదాబాద్/.గండీడ్:** గండీడ్ మండల కేంద్రంలో ఐదు రోజుల టీచర్స్ ట్రైనింగ్ లో భాగంగా మూడవ రోజు తెలుగు సబ్జెక్టు లో ఎఫ్ ఎల్ ఎన్. బోధన పద్ధతులు పునఃశ్చరణ ధ్వని అక్షర గుర్తింపు లేఖనం పఠనం ప్రాథమిక దశలో విద్యార్థులకు ఎలా బోధించాలి అని అనేక అంశాలపై ఆర్పీలు బోధించడం జరిగింది పిల్లలకు అక్షరాలు పదాలు గుర్తించడం చదవడంలో ఇబ్బంది పడుతున్నారు వాటిని అధిగమించేందుకు వారి స్థాయికి దిగి ఆటపాట మాటలతో బోధన జరపాలి విన్న అంశాలను అర్థం చేసుకోవడం తెలిసి నా చూసిన చదివినా అంశాల గురించి క్రమ పద్ధతిలో ఆత్మవిశ్వాసంతో నేర్చుకోవాలి ధ్వని గుర్తింపు అక్షర గుర్తింపు సక్రమంగా జరిగితే విద్యార్థులు సులభంగా చదువుతారు కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆర్.జనార్ధన్, ఆర్పీలు మహిపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, డి.సంజీవ రెడ్డి, రెడ్డిపల్లి సంజీవ రెడ్డి, కుర్మయ్య దయనంద్ శ్రీనివాస్ రవీందర్ మరియు పి.ఆర్.టి.యు మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, టి. ఎస్.యు.టి.ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య,టి.జి.యు.ఎస్ మండల అధ్యక్షులు రవీందర్, సి.పి.ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోమ లక్ష్మయ్య,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్పష్టత లేని సర్పంచుల పెండింగ్ బిల్లుల విడుదల

**ఏ ప్రాధాన్యత ప్రకారం బిల్లులు విడుదల చేసారు**
**రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తెలంగాణ వ్యాప్తంగా మాజీ సర్పంచుల యొక్క పెండింగ్ బిల్లుల విడుదలలో స్పష్టత లేకపోవడంపై రాష్ట్ర సర్పంచుల సంఘం తీవ్రంగా మండిపడింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 12769 గ్రామపంచాయతీలకు గాను 153 కోట్లు మాత్రమే విడుదల చేయడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1200 కోట్ల రూపాయల బకాయిలకు సర్పంచులవి ఎంత శాతం పెండింగ్ బకాయిలు విడుదల చేశారని ప్రశ్నించారు. పెండింగ్ బిల్లుల విడుదలపై స్పష్టత కరువైందని, పెండింగ్ బిల్లులు ఎంత శాతం విడుదల చేశారో ప్రభుత్వం వివరించాలని కోరారు. గ్రామపంచాయతీ వారిగా బకాయిలు ఎన్ని, విడుదల చేసిన బిల్లులు ఎన్ని ,ఇంకా ఎన్ని బిల్లులు పెండింగ్ లో ఉన్నాయనే వివరాలపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని కోరారు. గ్రామపంచాయతీలలో పాలకవర్గం లేక అవస్థలు పడుతున్న తరుణంలో పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీలను నడిపిస్తున్నారని పంచాయతీ కార్యదర్శులు వారి జీతాలను మొత్తం మరియు అప్పులు తెచ్చి గ్రామపంచాయతీలకు వెచ్చిస్తున్నారని అన్నారు. పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులు ఎన్ని ఉన్నాయో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల వారీగా ఎస్ డి ఎఫ్, సి డి ఎఫ్, ఎస్ ఎఫ్ సి ల ద్వారా చేపట్టిన పనులకు ఎన్ని బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి, ఇప్పటికి ఎంత విడుదల చేశారు, మిగిలినవి ఎన్ని అనే అంశంపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రజా పాలన అని చెప్తున్న ప్రభుత్వం అందాల పోటీలకు వందల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ గ్రామాల్ని ఆదర్శముగా తీర్చిదిద్దిన తెలంగాణ సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా సర్పంచుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎందరో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నా, రాష్ట్ర సర్పంచుల సంఘం ఏడాదిన్నరగా ఎన్నో పర్యాయాలు పోరాటాలు చేసినా ప్రభుత్వం పెండింగు బిల్లులు ఇవ్వకుండా ఏళ్ళకి ఏళ్ళు సతాయించడం ప్రజాస్వామ్య విరుద్ధమ నిధ్వజమెత్తారు.సర్పంచుల, పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో స్థానిక సంస్థల నిర్వహణను అడ్డుకుంటామని హెచ్చరించారు.

## భాగ్యరెడ్డి వర్మ గొప్ప సంఘ సంస్కర్త

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**అగ్నిధార న్యూస్,(రామగుండం):** భాగ్యరెడ్డి వర్మ గొప్ప సంఘ సంస్కర్త అని ఆయన చేసిన సేవలు శిరస్మరణీయ మని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం భాగ్యరెడ్డి వర్మ 137 వ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ అంబర్ కిషోర్ ఝా ముందుగా భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం సిపి మాట్లాడుతూ సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ హైదరాబాద్ సంస్థానంలో సంఘసంస్కరణ లకు ఎనలేని కృషిచేసిన మహోన్నతుడు సంఘసంస్కరణ ల కోసం అనేక పోరాటాలు చేశారని తెలిపారు హైదరాబాదు నగరంలో దళిత పాఠశాలను ప్రారంభించి దళితుల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని అన్నారు .ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు ఏ ఆర్ ఎసిపి ప్రభాత్ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం ఆర్ ఐ లు దామోదర్ వామనమూర్తి మల్లేశం సిపిఓ సిబ్బంది వివిధ విభాగాలకు సంబంధించిన వింగ్స్ ఆర్ముడు స్పెషల్ పార్టీ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ప్రజాప్రభుత్వం ఇస్తుంది

**టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఇండ్లు లేని ప్రతి పేదవాడికి ఇండ్లు వస్తాయని ఇందిరమ్మ కలలు కన్న ఇందిరమ్మ రాజ్యం వస్తుందని టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ అన్నారు కడ్తాల్ మండల్ మైసిగండి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరైనా ప్రొసీడింగ్స్ అందజేసి,ముగ్గులు పోసి ఇందిరమ్మ గృహం పనులు ప్రారంభించడం జరిగింది ఈ సందర్బంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ రేవంత్ ప్రజాప్రభుత్యం ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చే విధంగా మొదటి దాపాగా నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసిందన్నారు ఇందిరా గాంధీ నినాదం (ఘర్, కాపడా, ఖానా)ఇల్లు, తిండి, బట్టలు ప్రతి పేదవాడికి ఉండాలనేది ప్రభుత్వం కనీస భాద్యత అని గారిబి హటావో (పేదరిక నిర్ములన) అనే నినాదం కాంగ్రెస్ పార్టీ ఇందిరా గాంధీ ఆనాడే పిలుపు నిచ్చారన్నారు రాష్ట్ర పరిస్థితి అంత బాగాలేకున్నా ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇండ్లు మంజూరు చేసినదన్నారు గత పది సంవత్సరాలలో పేదవారికి ఇండ్లు నిర్మించలేదన్నారు ఇప్పుడు ప్రభుత్వం నిజాయితీ గా పార్టీలకు అతీతంగా అందరికి ఇండ్లు ఇవ్వాలని ఎక్కడ అవకతవకలు అవినీతి జరగకుండా పారదర్శకంగా ఉండే విధంగా పూర్తి భాద్యత నాయకుల పై అధికారుల పై న ఉందన్నారు ఇప్పటికే కల్వకుర్తి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అదనంగా ఇంకా 1000 ఇండ్లు మంజూరు కోసం ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రి తో మాట్లాడరని త్వరలో అయేక్క అదనపు ఇండ్లు వస్తాయని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు గ్రామాలల్లో ఇండ్లు రాని వారు అధైర్య పడొద్దని ఎమ్మెల్యే నేత్రుతవ్యం లో అందరికి ఇండ్లు వస్తాయని ప్రభుత్వ నియమ నిబంధనలతోనే ఇండ్లు నిర్మించుకోవాలని టి పి సి సి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ కోరారు మైసిగండి లో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు కేతావత్ జ్యోతి కి ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్ అందించిన ఇంటికి భూమి పూజ చేసి ముగ్గు పోసి ఇంటి పనులు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమలో,పంచాయతీ కార్యదర్శి జంగయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జటావత్ జహార్ లాల్ నాయక్, హిరా సింగ్ నాయక్ శారద రాజు విజయ చాతృ, కేతావత్ తుల్సి రాం నాయక్ గోపాల్, చందు ,సాయి, రమేష్ భాష సురేష్ ,బిచ్య రమేష్ గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం, చీపునుంతల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఇంజమూరి రజిని బాబు గత కొన్ని రోజులుగా అనారోగ్యం తో బాధపడుతు మరణించడం జరిగింది.ఈ విషయం స్థానిక బిఆర్ ఎస్ పార్టీ నాయకుల తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్ వెంటనే స్పందించి 3,000 స్థానికుల ద్వారా మృతురాలి కుటుంబం కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.అదే విదంగా బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎర్ర నరోత్తం రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యకర్తల సహకారంతో 22,000 వేల రూపాయలతో మొత్తం 25,000 రూపాయలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో, ఎర్ర నరోత్తమ్ రెడ్డి, ఎర్ర జనార్దన్ రెడ్డి, మండ్ల వెంకటయ్య బత్తుల బాలకుమార్ గౌడ్, నాయకులు, గుమ్మడి రాజు, బ్రహ్మ చారి, గోసికె గిరి గోసికె మధు, మధూరి శ్రీను, పిరికిరాల కృష్ణ, బత్తుల రమేష్,గుమ్మడి చెన్నకేశవులు, గుమ్మడి రామకృష్ణ, గొల్ల రాజు చినుకుంట్ల రాజు,బత్తుల బాలకృష్ణ, ఎనుక అలవాల్ రెడ్డి,ఎర్ర వేణుగోపాల్ రెడ్డి, మలే రఘువీర్ రెడ్డి, ఎర్ర ప్రదీప్ రెడ్డి, ఎర్ర సందీప్ రెడ్డి, మ్యాకం యాదగిరి, ఉదరి కృష్ణయ్య, మండ్ల గిరి బాబు, ఉదరి పార్వతాలు, బత్తుల శేఖర్ గౌడ్, చినుకుంట్ల శివ, పిరికిరాల శిలారి, వంకూరి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

## ఎలక్ట్రిసిటీ పోల్స్,స్ట్రీట్ లైట్లు పరిశీలన ఎలక్ట్రిసిటీ ఏ.ఈ శ్రీనివాస్.



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మే, 22** చెన్నూర్ శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి గత రెండు రోజుల క్రితం శ్రీపతి నగర్ లో పర్యటించిన సందర్భంగా..వార్డు ప్రజలు కరెంట్ ఫోల్స్ వీడి దీపాలు,కరెంటు సమస్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది.వెంటనే వివేక్ స్పందించి,ఎలక్ట్రికల్ ఏ.ఈ శ్రీనివాస్ ను ఆదేశించిన సందర్భంలో..శ్రీపతి నగర్ లో ఏ.ఈ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ వార్డు బాధ్యులు పైడిమల్ల నర్సింగ్ శ్రీపతి నగర్ లో పర్యటించి,ప్రజల వద్దకు వెళ్లి కరెంట్ సమస్యలను ఎన్ని ఫోన్స్ అవసరం ఉంటాయి.స్ట్రీట్ లైట్లు ఎన్ని అవసరం ఉంటాయి.ఎన్ని సార్లు కరెంటు పోతుందని. తెలుసుకొని ఎమ్మెల్యే వివేక్ సహకారంతో తొందరలో నే ప్రజల కరెంటు కష్టాలు తీరుస్తామని తెలియజేయడం జరిగింది.ఏ.ఈతో పాటు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,మంద తిరుమలరెడ్డి, ఎద్దు వెంకటాద్రి భోగి వెంకటేశ్వర్లు రామస్వామి సోమయ్య, సురేందర్,కుండే రామకృష్ణ శనిగారపు చంద్రయ్య.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన రజియా బేగం భర్త ఫరీద్ గుండెపోటుతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు మృతురాలి నివాసానికి చేరుకొని భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి 6500 ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దేశం పుల్లారెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ దేశం వెంకట్ రెడ్డి, ఎంపిటిసి కడల మల్లేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ మదన్ మోహన్ రావు, భాస్కర్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ కంకాల శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగం, నరేష్ గౌడ్, గొడుగు చంద్రశేఖర్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిజాముద్దీన్, రవి గౌడ్, రహీం, పాల్గొన్నారు.

## మందమర్రి ఏరియాను సందర్శించిన జి.ఎం, సివిల్ కార్పొరేట్ టి. సూర్యనారాయణ

**అగ్ని ధారా న్యూస్, మందమర్రి మండలం మే 22** మందమర్రి ఏరియా జి.ఎం కార్యాలయంలోని, కాన్ఫరెన్స్ హాల్లో ఎస్ ఓ టు జి ఎం విజయ ప్రసాద్ ఏర్పాటు చేసిన సమావేశం లో..జి.ఎం సివిల్ కార్పొరేట్ టి.సూర్యనారాయణ ఈనెల 31వ తేదీన, పదవి విరమణ పొందబోతున్న సందర్భంగా.. మందమర్రి ఏరియా ఎస్ ఓ టు జి ఎం.విజయ ప్రసాద్ మరియు జి.ఎం ఆఫీస్ హెచ్ ఓ డిలు,సివిల్ అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి ఒక్క అధికారికి పదవి విరమణ అనివార్యం అని అన్నారు.పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సంతోషంగా వారి జీవనం జరగాలని వారు అన్నారు,సింగరేణిలో అన్ని ఏరియాలలో చాలా అనుభవం కలిగిన వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో.. ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం వెంకటరమణ,ఎస్కే గ్రూప్ ఏజెంట్ ఖాదిర్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, డీ.జీ.ఎం,ఐ.ఈ.డి రాజన్న,సివిల్ ఎస్.ఈ రాము,సివిల్ ఎస్.ఈ జయప్రకాష్,డీజీఎం ఎఫ్ ఎ ఆర్ వి ఎస్ ఆర్ కే ప్రసాద్, మందమర్రి ఏరియా సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన సిఐటియు నాయకులు



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన సీనియర్ జర్నలిస్టు బందెల రాజశేఖర్ కుటుంబానికి కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్న రాతి పల్లి గ్రామంలో తన ఇంటి వద్ద సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం 32,600/ రూపాయల ఆర్థిక సహకారం అందించారు.ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, పూర్వ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఐటియు ఉద్యమ నిర్మాతల్లో ఒకరు, సింగరేణి గని కార్మిక ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పర్స సత్యనారాయణ 10వ వర్ధంతిని పురస్కరించుకొని సేవ కార్యక్రమంలో భాగంగా కార్మికులు, ఉద్యోగుల నుండి సేకరించిన నిధిని ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా బందెల రాజశేఖర్ కి ఆర్థిక సహకారం అందించడం జరిగిందని అన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ,,, బందెల రాజశేఖర్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని, అనంతరం కార్మిక వర్గ దినపత్రికలైన ప్రజాశక్తి నవ తెలంగాణ లో సుదీర్ఘకాలం పాత్రికేయునిగా పనిచేశారని, ఇలాంటి కామ్రేడ్ కుటుంబానికి తమ వంతుగా ఆర్థిక సహకారం అందించడం బాధ్యతగా భావించా మని, సిఐటియు కార్మిక వర్గ పోరాటాలు, ఉద్యమాలు తోపాటు ఇలాంటి ఆపదలు సంభవించినప్పుడు తనవంతుగా సహాయ సహకారాలు అందించే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని, సిఐటియు జిల్లా కమిటీ చేసిన ఈ కార్యక్రమానికి మానవతా దృక్పథంతో విరాళాలు అందించిన నాయకులకు, కార్యకర్తలకు, కార్మికులకు శ్రేయోభిలాషులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్, బిక్షపతి, మెండే శ్రీనివాస్, సహాయ కార్యదర్శిలు యం, రామాచారి, సిపెల్లి రవీందర్, నాయకులు మేదరి సారయ్య, ఆరేపల్లి రాజమౌళి, ఎం, ఏ గౌస్ఉద్దీన్, అంబాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు





## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి నియోజకవర్గం లోని అన్ని మండలంలోని గ్రామాలలో గుడిసెలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.తలకొండపల్లి మండలం జంగారెడ్డి పల్లి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ భూమి పూజ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యపడుతుందని, పేదలకు న్యాయం జరుగుతుందని, అర్హులైన పేదలందరికీ ఇండ్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, సుస్థిర పాలన అందించే దిశగా మన ప్రియతమ నేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుస్థిర పాలన సాగుతుందని, కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహా మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అంజయ్య గుప్తా, అజీమ్, ఎమ్మార్వో, ఎంపీడీవో, స్పెషల్ ఆఫీసర్లు, గ్రామ మాజీ సర్పంచ్లు రాజేందర్ రెడ్డి, జంగయ్య, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్,వెల్జల్ మాజీ ఉపసర్పంచ్ అజిజ్, మండలంలోని మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ ఉపసర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు మహిళలు తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య రక్షణే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ లక్ష్యం





## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం జంగారెడ్డి పల్లి గ్రామంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జై బాపు,జై భీమ్,జై సంవిధాన్, కార్యక్రమంలో భాగంగారాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బృహత్తర కార్యక్రమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సందర్భంగా రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు చల్ల నరసింహ రెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాలతో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షన జంగారెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన పాదయాత్రతో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని గ్రామలలోని ప్రతి వాడకు తిరుగుతూ మహాత్మా గాంధీ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, విగ్రహాలకు పూలమాలలు వేసి భారత రాజ్యాంగం పై నినాదాలతో పాదయాత్ర చేపట్టడం జరిగింది.భారత రాజ్యాంగం పై మరియు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మరియు బిజెపి నాయకులు అమిత్ షా పార్లమెంటు సాక్షిగా కించపరిస్తూ చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండిస్తూ రాజ్యాంగం యొక్క విలువలను గ్రామలలో విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఏఎంసి చైర్మన్ యటా గీత నరసింహ, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్,ఏఎంసి డైరెక్టర్లు, అంజయ్య గుప్తా, ఎండి అజీమ్, వెల్జాల్ మాజీ ఉపసర్పంచ్ అజిజ్, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా కాంగ్రెస్ పార్టీ అభిమానులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# బూటకపు ఎన్కౌంటర్లను ఖండించండి

## ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్




**అగ్నిధార న్యూస్,( రామగుండం):** మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు తో పాటు 28 పైగా మంది మావోయిస్టులను హత్య చేసిన ఫాసిస్టు చర్యలను ఖండించాలని ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్ లు. పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం గోదావరిఖనిలో చౌరస్తాలో సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అడవుల్ని కార్పొరేట్లకు అప్పగించే లక్ష్యంతో మోడీ సర్కార్ తలపెట్టిన ఆపరేషన్ కగార్ హత్యాకాండ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ , సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్. లు మాట్లాడుతూ.. అడవి సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ఆపరేషన్ కగారు పేరుతో కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్రలో భాగంగా బూటకపు ఎన్కౌంటర్లు చేస్తుందని ఆరోపించారు. 2026 కల్లా మావోయిస్టు పార్టీని లేకుండా చేయాలనే లక్ష్యంతో మోడీ ప్రభుత్వం ఈ నరమేధానికి ఒడి కట్టారన్నారు.నిన్న జరిగిన బూటకపు ఎన్కౌంటర్లో అనేకమంది మావోయిస్టులు మృతి చెందారని మృతులలో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో పాటు 28 పైగా దళ సభ్యులు ఉన్నారని ఇలా పోలీసు బలగాలు చుట్టుముట్టి కాల్చి చంపడం ఆనవాయతిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే సంవత్సర కాలంలో 500 మందిని చంపేశారని అందులో అమాయకులు, సాధారణ ఆదివాసులు కూడా వున్నారన్నారు.ఈ నరమేధం ఆపాలని పౌర సమాజం కోరుతున్న దేశ పౌరుల మీద, ప్రజల తరుపున నిలబడే వారిమీద అంతర్గత యుద్ధం చేయడం బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం ఒక విధానంగా చేస్తున్నదన్నారు. పౌర సమాజ విజ్ఞప్తిని, శాంతియుత చర్చలకు సిద్ధం అన్న మావోయిస్టు పార్టీ ప్రతి పాదనను కనీసం పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫాషిస్ట్ విధానాన్నే అమలు జరుపుతున్నదనీ ఇప్పటికైనా మధ్య భారతంలో జరిగే నరమేధాన్ని ఆపాలి. రక్తపు మరక ల తో, పచ్చటి అడవిని, అదివాసి ప్రాంతాలను ధ్వంసం చేయవద్దని కోరారు. ఆపరేషన్ కగార్ నీ వెంటనే నిలిపివేయాలని సైనిక బలగాలని వెనక్కి రప్పించాలని ప్రభుత్వం చేస్తున్న ఈ హత్యలపై సుప్రీంకోర్టు చే న్యాయ విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. బూటకపు ఎన్కౌంటర్లో మరణించిన నంబాల కేశవరావు తోపాటు మిగతా మావోయిస్టు పార్టీ సభ్యులకు సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ విప్లవ జోహార్లు ప్రకటిస్తుందన్నారు. ప్రభుత్వం చేస్తున్న ఈ నరమేధాన్ని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని కోరారు. ఇంకా ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ, ప్రజాసంఘాల నాయకులు బి అశోక్, చిలుక శంకర్,ఐ రాజేశం, కొల్లూరి మల్లేష్, మెరుగు చంద్రయ్య,పైడిపల్లి రమేష్ ఎడ్ల రవికుమార్, ఆర్ రాయ మల్లు,పి మొండయ్య, ఎన్ సి బాబు, బి రాజనర్సు, ఐ సాంబయ్య, ఏ చంద్రయ్య, కే సదానందం, ఖాన్ పెల్లి మల్లేశం. తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ సురభి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** రానున్న మూడు నాలుగు రోజులు జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా రానున్న రోజుల్లో ఉరుములతో కూడిన వర్షాలు పడవచ్చని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, విపత్తు నిర్వహణ ప్రత్యేక అరవింద్ కుమార్, పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి ఎస్. చౌహాన్ జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక కార్యదర్శి మాట్లాడుతూ రానున్న మూడు నాలుగు రోజుల్లో రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వడగళ్ల వర్షం పడే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా రైతులు పండించిన ధాన్యం తడిచిపోకుండా కొనుగోలు వేగవంతం చేయడంతో పాటు వర్షం పడితే తడిచిపోకుండా టార్పాలిన్ లు కప్పి ఉంచేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 2.90 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి మిల్లులు, గోదాములకు తరలించడం జరిగిందని తెలిపారు. మరో 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని, ధాన్యం తడిచిపోకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వాతావరణ రిపోర్టు ముందుగా తెలుసుకోడానికి దామిని యాప్ వర్షాభావ వాతావరణం పరిస్థితులు ముందుగా తెలుసుకోడానికి ప్రజలు డామిని యాప్ ను మొబైల్ ఫోన్ లో డౌన్లోడ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా రైతులు ఈ యాప్ వల్ల ముందస్తుగా వాతావరణ వివరాలు తెలుసుకొని పంట నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చున్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, పిడి డిఆర్డిఓ ఉమాదేవి, కో ఆపరేటివ్ అధికారి బి.రాణి, డి.యం. సివిల్ సప్లై జగన్మోహన్ తదితరులు టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నిరంజన్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**ఖిల్లా,ఘనపూర్,మండలం,దింతికుంట తండా వాస్తవ్యు లు ముడావత్ లక్ష్మి,లక్ష్మణ్ నాయక్ల ఆహ్వానం మేరకు వారి కుమారుడు రాజేష్ చౌహాన్, సరితల, వివాహ రిసెప్షన్ కి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో నూతన దాంపత్య జీవితాన్ని గడపాలని ఆశీస్సులు అందజేశారు. వనపర్తి పట్టణం 12 వ వార్డు రాజనగరం కి చెందిన కృష్ణయ్య రాములమ్మల ఆహ్వానం మేరకు వారి కుమారుడు నగేష్, మనీషాల వివాహనికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో నూతన దాంపత్య జీవితాన్ని గడపాలని ఆశీస్సులు అందజేశారు.మాజీ మంత్రి వెంట మాజీఎంపీపీ కృష్ణ నాయక్, జాత్రు నాయక్,కురుమూర్తి యాదవ్,మాజీఎంపీటీసీ,విజయమ్మ,విజయ్ కుమార్,పీన్యా నాయక్,మాజీ సర్పంచ్ శీను, నాయక్,గోవిందు నాయక్, ఉపసర్పంచులు లోక్య నాయక్, చిట్యాల రాము రమేష్ నాయక్,నాయకులు భాష నాయక్, రవి నాయక్,తిరుపతి నాయక్,బాల బాలచంద్ర, బుజ్జిబాబ, కుమ్మరి సత్యం, కరుణాకర్, బాలస్వామి, సిహెచ్ రమేష్, వంశీ, తుమ్మల నరేష్,తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు


**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** మాదారి భాగ్య రెడ్డి వర్మ ఆశయ సాధన కోసం పనిచేయాలని ఆర్డీఓ సుబ్రమణ్యం అన్నారు.భాగ్య రెడ్డి వర్మ 138వ జయంతి ఉత్సవాలను గురువారం ఐ.డి. ఒ.సి. ప్రాంగణంలో జిల్లా యంత్రాంగం తరఫున అధికారికంగా నిర్వహించారు. ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ఆర్డీఓ తో పాటు, ఈ .డి ఎస్సీ కార్పొరేష్ మల్లికార్జున్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, సంఘ నాయకులు భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ మాదారి భాగయ్య దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారనీ, విద్య ద్వారానే దళితులు ఆత్మగౌరవం, అభివృద్ధి సాధించగలరనే విశ్వాసంతో హైదారాబాద్ లో దళితుల కొరకు 30 పాఠశాలలు ఏర్పాటు చేశారని చెప్పారు. హిందూ సమాజంలోని అస్పృశ్యత, అంటరానితనం పై అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు. సమాజంలో ఉన్న జోగిని, దేవదాసి, వెట్టిచాకిరి వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించి సమాజంలో మార్పు కొరకు కృషి చేశారని తెలిపారు.ఆది ఆంధ్ర సభ నిర్వహించి దళితులను, అణగారిన వర్గాల ప్రజలను చైతన్య పరిచేందుకు కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ.డి ఎస్సీ కార్పొరేష్ మల్లికార్జున్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి యం. డి. అఫ్జల్, సంఘం నాయకులు గంధం నాగరాజు,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీచుపల్లి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసిన వనపర్తి ఎమ్మెల్యే దంపతులు

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** హనుమాన్ జయంతి వేడుకను పురస్కరించుకొని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, శారదా రెడ్డి దంపతులు గురువారం బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించి దర్శించుకున్నారు ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వేదపండితులు దంపతులిద్దరికీ వేద ఆశీర్వాదం ఇచ్చారు బీచుపల్లి ఆంజనేయ స్వామి ఎంతో మహిమాన్వితుడని కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా స్వామివారిని సేవించుకుంటారని వేద పండితులు వివరించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి పెబ్బేరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు, నాయకులు సురేందర్ గౌడ్ రంజిత్ కుమార్, యాపర్ల రాంరెడ్డి, మధుసూదన్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవంలో పాల్గొననున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

### కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని జూలపల్లి గ్రామంలో శ్రీ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా నేడు అనగా తేదీ 23-5-25 శుక్రవారం 10:30 గంటలకు కల్యాణ మహొత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొననున్నారు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. కావున మార్కెట్ కమిటీ చైర్మన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగల్ విండో చైర్మన్,మహిళా కాంగ్రెస్ మరియు యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.